

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శనివారం 17 జనవరి 2026


### మున్సిపల్ ఎన్నికల వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ

## తప్పులు లేకుండా పారదర్శకంగా చేయాలి

### జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్....**

మున్సిపల్ ఎన్నికల వార్డుల రిజర్వేషన్ల ప్రక్రియ ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ వార్డుల రిజర్వేషన్ల విషయమై ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రిజర్వేషన్ల అమలుకై జీవో ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్సిపాలిటీల్లో వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేసే సమయంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ను తప్పనిసరిగా అనుసరించాలని తెలిపారు. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించిన రిజర్వేషన్లు నిబంధనల ప్రకారం, పారదర్శకంగా అమలు చేయాలన్నారు. గత ఎన్నికల రిజర్వేషన్ డేటా, జనాభా గణాంకాలు, రొటేషన్ విధానం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మున్సిపల్ కమిషనర్లు వారి పరిధిలోని వార్డుల వివరాలు, రిజర్వేషన్ పట్టికలను ముందుగానే సిద్ధం చేసి జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని, అవసరమైన చోట స్పష్టత కోసం వెంటనే సంప్రదించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ సవ్యంగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు.

## ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం

**నార్కట్ పల్లి , మేజర్ న్యూస్:**



నార్కట్ పల్లి మండల కేంద్రము నుండి మునుగోడు మండల కేంద్రం వరకు పోయే రోడ్డు రైల్వే అండర్ పాస్ దగ్గర నీళ్లు నిలిచి ఎంతోమంది బండి మీది పడుతున్నారని బ్రాహ్మణ వెల్లంల మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో భార్య భర్తలు బాబుతో కలిసి మోటర్ సైకిల్ మీద జారిపడిపోయారని ఇలా చాలా ప్రమాదాలు జరుగుతున్నవి ఏనుగులదోరి ,చౌడంపల్లి, బ్రాహ్మణ వెల్లంల, ఔరవాణి, ఎలికట్టే పోయే గ్రామ ప్రజలు మరియు మునుగోడుకు పోయే ప్రజలు ఇబ్బంది పడుతున్నారని దీనికి సంబంధించి నీళ్లు పోయే దగ్గర మట్టి పేరుకుపోయినది మట్టిని తొలగించాలని కోరారు. గత మూడు నెలల నుండి ఎవరూ పట్టించుకోవడం లేదు కావున జాగ్రత్తతో నెమ్మదిగా ప్రయాణించగలరని మనవి కావున ఎంపిడిఓ లేదా నార్కట్ పల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి లేదా ఆర్ అండ్ బీ అధికారులు అందరూ సమిష్టితో సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను డిమాండ్ చేశారు.

### రోడ్డు భద్రత పట్ల ఉద్యోగులు...పౌరులను . యువతను.

## దేశసైనికులుగా ప్రభావితంచేయాలి

### డిఎస్పి ప్రసన్నకుమార్..




**సూర్యాపేట మేజర్ క్రైమ్ న్యూస్: (జనవరి 16) :**

ఈరోజు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ మహోత్సవాలు సందర్భంగా. ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ అవగాహన కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మాట్లాడుతు. ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు వల్ల ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. ఈ మరణాలను తగ్గించడంలో ప్రభుత్వ ఉద్యోగులు. తమవంతుగా పౌరులను ,యువతను, రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించి దేశా సైనికులాగా పని చెయ్యాలని సూచించారు. ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత మనపై ఉన్నదని అన్నారు. ప్రయాణ సమయంలో హెల్మెంట్ మరియు సీట్ బెల్ట్ ధరించాలని. మరియు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని సూచించారు. అలా జరుగుతే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రోడ్డు భద్రత కార్యక్రమం. ఉద్యమంలోగా సాగాలని. ఉద్యోగులు పౌరులు మరియు యువత భాగస్వామ్యం కావాలని కోరారు. రోడ్డు భద్రత పట్ల నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా వాహనలు నడుపుతామని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్. ఎంఈఓ శ్రీనివాస్, ఆర్ఎంఓ లక్ష్మణ్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, టౌన్ ఎస్సైలు మహేంద్ర నాథ్ ,శివతేజ, ఐలయ్య , ఏఎంవిఐ విక్రమ్, ఏఎంవిఐ, సంపత్, మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి బహిరంగ సభ స్థల పరిశీలన

**దేవరకొండ మేజర్ న్యూస్**

ఇటీవల దేవరకొండ కు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దిమడుగు లో సేవాలాల్ మహరాజ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం అన్నారు శుక్రవారం మద్దిమడుగు లో ఫిబ్రవరి 15 తేదీ నాడు సేవాలాల్ మహరాజ్ విగ్రహ పనులు ప్రారంభం మరియు లక్ష మందితో ఏర్పాటు చేసే బహిరంగ సభ స్థల పరుశిలనకు వెళ్లిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ .అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ. ఎమ్మెల్సీ శంకర్ నాయక్.రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు రాములు నాయక్, మద్దిమడుగు లో భోగ్ బండారో కార్యక్రమంలో నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## మోడల్ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశం కు నోటిఫికేషన్

**మోత్కూర్, మేజర్ న్యూస్:**

తెలంగాణ మోడల్ పాఠశాలలో 2026-27 సంవత్సరానికి 6 నుంచి 10వ తరగతి వరకు ప్రవేశం పొందుటకు నేడు నోటిఫికేషన్ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుందని ఎంఈఓ సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశం పొందుటకు ఈ 28 నుంచి, ఫిబ్రవరి 28 వరకు ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 9 నుంచి హాల్ టికెట్లు పొందవచ్చన్నారు. ఏప్రిల్ 19 న ప్రభుత్వం తమకు కేటాయించిన మోడల్ పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు జనరల్ విద్యార్థులకు 200 రూపాయలు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ విద్యార్థులకు 125 ఫీజు ఉంటుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# దశదినకర్మకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు..

**నూతనకల్..మేజర్ న్యూస్..**



మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి మూరగుండ్ల పెద్ద చంద్రయ్య దశదినకర్మకు శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు హాజరై మృతును చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, గ్రామ శాఖ అధ్యక్షులు ముగుళ్ల వెంకన్న,వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్,సంగినేని సురేందర్,గోవర్ధన్,బండపల్లి సురేందర్,గోల్కొండ సతీష్, మూరగుండ్ల అనిల్,గోల్కొండ కరుణాకర్,నాయకులు కొచ్చర్ల బాబు,బత్తుల విద్యాసాగర్, గోల్కొండ విశాఖ,కనకటి మహేష్,వీరమల్ల యాదగిరి, బండి అనిల్,రమేష్,కిరణ్, రాంబాబు,సాగర్,సతీష్, లింగయ్య,శ్రీశైలం,వెంకటేష్,గణేష్, నరేష్,మురళి,బాలకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత..

**నూతనకల్..మేజర్ న్యూస్..**



మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన దూసరి వెంకట నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆపదలో ఉన్నవారికి మా వంతుగా మేము సహాయం చేస్తామని ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ 25 కేజీల బియ్యం అందించగా,స్థానిక వార్డు మెంబర్ కనకం చక్కని ప్రభాకర్ 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పురం శ్రవణ్ కుమార్, చింతమల్ల నగేష్, మొలుగూరి సంధ్యారాణి,గుర్రం అనసూర్య,గ్రామ పెద్దలు భాషనపల్లి మల్లయ్య,సురకంటి నర్సిరెడ్డి, గుండగాని వెంకన్న, బొల్క నాగయ్య,గడ్డమీది సత్యనారాయణ,రేసు మల్లయ్య, బొక్క సత్యనారాయణ, పయ్యావుల సురేష్, బాసనపల్లి వెంకన్న,సూరారపు రవి, పయ్యావుల వీరన్న,పయ్యావుల శంకర్,దామల్ల రమేష్,గుర్రం ఉపేందర్,బాషిపంగ మధు, దామల్ల రాజేష్,కనకం వరుణ్, గుర్రం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ ర్యాలీ నీ ప్రారంభించిన:- సీఐ వెంకటరెడ్డి



**దేవరకొండ మేజర్ న్యూస్**

దేవరకొండ పట్టణంలో శుక్రవారం సీఎం కప్ ర్యాలీని ప్రారంభించి దేవరకొండ సిఐ వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు క్రీడలలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలన్నారు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వము ప్రాధాన్యతనిస్తున్నారు యువత క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత లభిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ నాయకులు, పోలీసులు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

## తుది జాబితా విడుదల

**మోత్కూర్,మేజర్ న్యూస్:**

మోత్కూరు మున్సిపాలిటీలో ఉన్న 12 వార్డులకు సంబంధించి 26 పోలింగ్ స్టేషన్ల తుది జాబితాను ప్రకటించినట్లు మున్సిపల్ కమీషనర్ కె సతీష్ కుమార్ శుక్రవారం తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో నోటిస్ బోర్డు పై పోలింగ్ స్టేషన్ల తుది జాబిత పత్రాలను ప్రదర్శించినట్లు చెప్పారు.

# పోలీస్ సెంట్రల్ అండ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ రూమ్ పరిశీలించిన.... ఎస్పీ నరసింహ ఐపీఎస్...

**సూర్యాపేట జిల్లా మేజర్ క్రైమ్ న్యూస్:**

జనవరి 16 ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జిల్లా కార్యాలయం నందు ఉన్న పోలీస్ సెంట్రల్ కంట్రోల్ రూమ్, పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ల పనితీరును పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. డయల్ 100, పెట్రో కార్, నైట్ పెట్రోలింగ్, హైవే పెట్రోలింగ్, బ్లూ కోట్స్, బీట్ డ్యూటీలను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. ఎక్కడ ప్రమాదాలు సమస్యలు, వచ్చిన నేరుగా అధిక సంఖ్యలో డయల్ 100 కు ఫిర్యాదులు వస్తున్నాయని ఫిర్యాదుల పట్ల వేగంగా స్పందించి బాధితులకు పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా జిల్లాలో పరిస్థితులను , అనుమానిత, కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ సంబంధిత పోలీసు వారికి సమాచారం అందించి. నేరాల నివారణలో కృషి చేయాలని అన్నారు. ప్రతి అంశాన్ని సెంట్రల్ ,కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ వేగవంతగా చేసి సేవలందించడం ద్వారా జిల్లా పోలీస్ శాఖకు గుర్తింపు వస్తుందని సూచించారు. జిల్లా పోలీస్ కంట్రోల్ సెంటర్ నుండి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం, సమన్వయం చేస్తూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి నరసింహ ఐపీఎస్ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సెంటర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్ ,పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై ,సిబ్బంది పాల్గొన్నారు.

# హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవొద్దు.

**మునగాల మేజర్ న్యూస్ :-**




రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులను త్వరగతిన ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపినారు. రోడ్డు భద్రత అరైవ్ ఎలైవ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం లో ఉద్యోగులకు హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ పట్టుకోవడం, ప్రమాద సమయంలో గోల్డెన్ హవర్, ప్రయాణ సమయల్ రోడ్డు వినియోగం అంశాల గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం సంభవించినప్పుడు త్వరితగతిన క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో పౌరులు బాధ్యతగా ఉండాలని గోల్డెన్ అవర్ రెస్పాన్స్ టైం లో చికిత్స అందించి ప్రాణదాతలు కావాలని కోరారు. అజాగ్రత్తల వల్లనే ఎక్కువ రోడ్డు ప్రమాదాల సంభవిస్తున్నాయని ప్రతి ఒక్కరు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని. హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ పెట్టుకోవడం మరవద్దని ఇవి రక్షణగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఆర్ ఐ రామారావు,రెవెన్యూ ఉద్యోగులు పోలీస్ సిబ్బంది పౌరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ నూతన యూత్ క్లబ్ ఎన్నిక..



**నూతనకల్..మేజర్ న్యూస్..**

మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ నూతన యూత్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా మారోజు సదానంద చారి,గౌరవ అధ్యక్షులు పబ్బతి సుమన్,ఉపాధ్యక్షులు మల్యాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పేర్ల ధనుష్, సహాయ కార్యదర్శి భాత్కయోగి,కోశాధికారి నేతి విజయ్,క్రీడల కన్వీనర్ నాగెల్లి విగ్నేష్,సాంస్కృతిక విభాగం ఎనగందుల భాను ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి జయకుమార్, ఉప సర్పంచ్ పాల్వాయి నాగయ్య,నాయకులు తొనుకునూరి సైదులు గౌడ్ గ్రామ వార్డు సభ్యులు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ..

**నూతనకల్..మేజర్ న్యూస్..**



మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ ఐతరాజు మధు తండ్రి ఐతరాజు సోమయ్య శుక్రవారం మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాశోజు మదనాచారి,గ్రామ శాఖ అధ్యక్షులు మస్కాపురం వెంకన్న లు మృతుని పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డ్ సభ్యులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, క్రీడా రంగాల్లో యువతను ప్రోత్సహించడమే లక్ష్యం.....!

మర్రిగూడ, మేజర్ న్యూస్:



యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణ, అంకితభావంతో కృషి చేస్తే విజయం తప్పకుండా దరిచేరుతుందని యరగండ్లపల్లి సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ అన్నారు. మండలంలోని యరగండ్లపల్లిలో సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ముత్యాలమ్మ రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో వారం రోజుల నుంచి వైపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -3 ను నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఫైనల్ మ్యాచ్ ముగియడంతో సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ విజేతలకు నగదు తో పాటు ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి 25,000, ద్వితీయ బహుమతి 15,000, తృతీయ బహుమతి 10,000 నగదు తో పాటు ట్రోఫీలను మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్ తో కలిసి ఆయన అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ,నాయకులు ,వార్డ్ మెంబెర్స్ , ఆర్గనైజర్ లు , యువకులు పాల్గొన్నారు.

# కత్తులతో దాడి ఇరు వర్గాలపై కేసు నమోదు....!

మర్రిగూడ, మేజర్ న్యూస్:

పాత కక్షలు మనసులో పెట్టుకుని కత్తులతో దాడి చేసిన సంఘటన మర్రిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై మునగాల కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాజుపేటతండా గ్రామపంచాయతీకి చెందిన పందుల పాండు అతని కుమారులు శ్రీకాంత్, సతీష్ పాత కక్షలు మనసులో పెట్టుకుని అదే గ్రామానికి చెందిన మారగోని ప్రవీణ్ పై కత్తులతో దాడి చేయగా అతని స్నేహితులు మహేష్ ,భానుచరణ్, బండి శంకర్ ఆపడానికి ప్రయత్నించగా సదరు వ్యక్తులు వారిపై కూడా కత్తులతో దాడి చేసినట్లు ఎస్సై వెల్లడించారు. అనంతరం పందుల సతీష్ మరికొంత మంది అతని స్నేహితులను పిలిపించి, మారగొని ప్రవీణ్ అతని స్నేహితులు అయిన మారగొని మహేష్, వల్లపు భాను చరణ్, బండి శంకర్ లపై దాడి చేయించారని ఆయన తెలిపారు. ఇట్టి సంఘటనలో పందుల శ్రీకాంత్ కి కూడా గాయాలు అవ్వగా ఇరు వర్గాల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణారెడ్డి వెల్లడించారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



నేరడుగొమ్ము,మేజర్ న్యూస్: -తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ చీరల పంపిణీలో భాగంగా దేవరకొండ నియోజక వర్గం,నేరడుగొమ్ము మండల కేంద్రంలో ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ చొరవతో గ్రామ పంచాయతీ దగ్గర సర్పంచ్ పులికంటి సుధాకర్ (మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు),ఉప సర్పంచ్ ఎలిజర్ల శ్రీను మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం స్త్రీలకు పెద్ద పీట వేసిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకం ఇలాంటి మరెన్నో పథకాల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం పురుషోత్తం,సీసీ ఆంజనేయులు,మహిళా సంఘం అధ్యక్షురాలు పులికంటి అరుణ,పద్మ, పార్వతమ్మ,మాజీ ఎంపీటీసీ గిరి యాదయ్య, ముక్కమల్ల శేఖర్,పల్లు శంకరయ్య,ముక్కమల్ల శేఖర్, ఆరేకంటి యేసయ్య, అయిదవ వార్డ్ మెంబర్ నాగటి అమృత, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయి.

బీబీనగర్,మేజర్,న్యూస్:



క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ లు అన్నారు. మండలంలోని పెద్దపలుగు తండాలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టులకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో శుక్రవారం వారు పాల్గొని బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువతలో ఐకమత్యంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటి భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీలలో స్థానాన్ని సంపాదించుకోవాలని వారు సూచించారు. యువత చెడు వ్యసనాలకి అలవాటు పడకుండా క్రీడలలో రాణించాలి అన్నారు.ఈ కార్యక్రమం,సర్పంచ్లు ధారవత్ గోపి నాయక్, సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, భువనగిరి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ్ రెడ్డి,గ్రామ పెద్దలు,యువత పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బహుమతులు అందజేసిన పదం రవి...!

మర్రిగూడ, మేజర్ న్యూస్:



మండలంలోని మేటి చందాపురం ఇందుర్తి గ్రామ సర్పంచ్ పదం రవి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంటు నిర్వహించారు. మేటి చందాపురం, ఇందుర్తి , కొట్టాల, నామాపురం యువకులు పాల్గొన్న ఈ టోర్నమెంట్ లో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ పదం రవి మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా మానసిక ఉల్లాసం కలిగిస్తాయని తెలిపారు. క్రీడాకారులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని పదం రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జంగిలి లక్ష్మీప్రసన్న రవి పదం నవీను శీను అశోక్ చెరుకు రమేష్ లింగయ్య స్వామి మైబు శివశంకర విక్కీగ్రామ ప్రజలు మరియు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# దొంగల హల్ చల్... నగదు బంగారం చోరీ...!

మర్రిగూడ, మేజర్ న్యూస్



: మండలంలోని తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన దేరంగుల శ్రీను అనే అతను సంక్రాంతి పండగ నిమిత్తం భార్య పిల్లలతో కలిసి తన అత్తగారి ఇంటికి వెళ్లగా రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడి 50,000 రూపాయలు 5 గ్రాముల బంగారం దొంగిలించినట్లు ఎస్సై మునగాల కృష్ణారెడ్డి తెలిపారు. సదరు శ్రీను పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

## బాణాసంచా కాల్చిన బిజెపి నాయకులు

నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్



మహారాష్ట్రలో శుక్రవారం నాడు మున్సిపాలిటీ ఎలక్షన్లో బిజెపి ఘన విజయం సాధించడం జరిగింది ఈ యొక్క విజయాన్ని నార్కట్ పల్లి లో బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బిల్లకంటి శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. నార్కెట్ పల్లి లో నల్గొండ సర్కిల్ వద్ద టపాసులు కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, 1 వ వార్డు మెంబర్ వడ్డగోని రామలింగం, పాలకూరి రమేష్, సురిగి నాగరాజు, పసునూరి సంపత్, రావుల తిరుమలేష్,పామనగుండ్ల శివ, నడింపల్లి పార్థసారథి, పుల్లంల నవీన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు త్రాగు నీరు అందించిన సర్పంచ్

నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:-

పెద్దమునిగల్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి గురు నానక్ గుడి ముందు ఉన్న బోరు మోటారు గత కొన్ని నెలలుగా పాడైపోయి ఉంటే గ్రామ సర్పంచ్ అంబలి రవీందర్ నాయక్ బోరు మోటారును మరమ్మత్తు చేయించి ఆ కాలనీలో ఉన్న పెద్దమనుషులతో ప్రారంభించి గ్రామ ప్రజలకు తాగు నీరు అందించారు.ఈ కార్యక్రమంలో రాపర్తి వినయ్ కుమార్,శ్రీకాంత్, చందు,నాగార్జున, లక్ష్మణ్, సర్దార్,తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలగూడెం గ్రామంలో ఓన్ డే క్రికెట్ టోర్నమెంట్

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్:**



గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో సంక్రాంతి పండగ సందర్భంగా గురువారం రోజున ఓన్ డే క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ప్రథమ బహుమతి దాత ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్,5016 ద్వితీయ బహుమతి దాత రెండో వార్డ్ నెంబర్ పోలే ఆదాం 3016 ఈ క్రికెట్ టోర్నమెంట్లో మూడు జట్టులు పాల్గొనడం జరిగింది. మొదటి టీమ్ కెప్టెన్ పాలడుగు పవన్ కుమార్ రెండవ టీమ్ కెప్టెన్ శశిధర్ మూడవ టీమ్ కెప్టెన్ కట్ట శివ. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో యువత క్రీడలలో చురుగ్గా పాల్గొనాలని చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆదర్శప్రాయంగా యువత చైతన్య కలిగి ఉండాలని ఆయన అన్నారు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన వారు మొదటి బహుమతి పోలే శశిధర అండ్ టీమ్ 5016 రెండో బహుమతి కట్ట శివ అండ్ టీమ్ 3016 ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మారపాక అంబేద్కర్ రెండో వార్డ్ మెంబర్ పోలే ఆదాం పదవ వార్డ్ మెంబర్ పాలడుగు పవన్ కుమార్ మరియు చక్రవర్తి సుధాకర్ శశి నరసింహ కిరణ్ సతీష్ నరేష్ శంకర్ నాగరాజు గణేష్ విజయ్ తదితరులు పాల్గొన్నారు,

# ఇందిరమ్మ చీరల పథకం హర్షనీయం

## -పెద్దగోని మౌనిక గౌడ్

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**



సిరిసిల్ల చేనేత కార్మికుల చేత నేయించిన కోటి నాణ్యమైన చీరలను రాష్ట్రంలోని కోటి మంది ఆడబిడ్డలకు "ఇందిరమ్మ చీరల పథకం" కింద పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనియమని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సోషల్ మీడియా ఒక ప్రకటన తెలిపారు.ఆమె మాట్లాడుతూ..చీరల ఉత్పత్తి, నాణ్యత, అర్హులైన ప్రతి మహిళకు చీరను పంపిణీ చేసే అంశం పై సమీక్ష నిర్వహించి, చీరల ఉత్పత్తి బాధ్యత సిరిసిల్ల నేత కార్మికులకు అప్పగించి, భారీ ఎత్తున ఉత్పత్తికి సమయం పట్టే అవకాశం ఉన్నందున రెండు దశల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సమావేశంలో,మొదటి విడతగా ఇందిరాగాంధీ జయంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఈరోజు(బుధవారం) ఈ పథకాన్ని తొలుత గ్రామీణ మహిళలకు పంపిణీతో ప్రారంభించాలని,తెలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవమైన డిసెంబర్ 9 నాటికి అర్హులైన ప్రతి గ్రామీణ మహిళకు ఈ పథకం కింద చీరను అందజేయాలని,పట్టణ ప్రాంత ఆడబిడ్డల కోసం మార్చి 1, 2026 నాడు మలి విడత పంపిణీ ప్రారంభించిడ అంతర్జాతీయ మహిళా దినోత్సవమైన మార్చి 8 నాటికి పంపిణీ పూర్తి చేయాలని నిర్ణయం తీసుకున్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మౌనిక గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ సర్పంచ్ చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్ర

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**





ఆదర్శ కమ్యూనిస్టు అంటే చింతల భూపాల్ రెడ్డి నిదర్శనం అని సిపిఐఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి హత్య అనంతరం చౌటుప్పల్ ప్రాంత ఉద్యమం ఎదుర్కొన్న సమయంలో పార్టీకి అంది వచ్చిన మార్క్సిస్ట్ కార్యకర్త చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు .ఒక్క రోజైనా కమ్యూనిస్టుగా బ్రతికి చూడు దాని విలువ తెలుస్తుందని,ఈ రోజుల్లో ఏ ఎండకు ఆ గొడుగు పట్టే నాయకుల కాలంలో అనేక నిర్బంధాలకు ఎదురొడ్డి నిలిచిన నేత పేదల సమస్యల పై పోరాటాల రూపకర్త, కార్మిక కర్షక నాయకులు శత్రువుతో కూడా ప్రేమించబడి గుణం కలిగిన వాడు యువ కార్యకర్తల తయారీదారుడు, ఎర్రజెండాను కార్యకర్తల ను కంటికి రెప్పల కాపాడుకున్న కాపలాదారి, శత్రువులాల్లో కూడా అభిమానులు కలిగిన నాయకుడు కామ్రేడ్ చింతల భూపాల్ రెడ్డి అని అన్నారు. సిపిఎం పార్టీ మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ.. చింతల భూపాల్ రెడ్డి తొలి రోజుల్లో ఒకపక్క కాంగ్రెస్ దాడులు, మరోపక్క పీపుల్స్ వారు దాడుల నిర్బంధాలకు ఎదురొడ్డి చౌటుప్పల్ మండలంలో సిపిఎం పార్టీని నిలబెట్టడంలో ముఖ్య భూమిక పోషించిన నాయకుడని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. చౌటుప్పల్ లో యువజన ఉద్యమంలో ముందు వరుస లో ఉండి ఆ తర్వాత ఈ ప్రాంతంలో వెలసిన అనేక పరిశ్రమలు ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా బ్రతుకుతెరువు కోసం పనికి వచ్చిన వాళ్ళ సమస్యలపై ఎటువంటి భేదం లేకుండా స్పందించి ఆపదలు ఆదుకున్న నాయకుడు కార్మికుల పక్షాన నిలబడి ,వాళ్ళ హక్కుల కోసం నిరంతరం కృషి చేసి పార్టీని నిలబెట్టిన నాయకుడని అన్నారు. చింతల భూపాల్ రెడ్డి అంతిమయాత్ర లో వేలాదిమంది ఆయన అభిమానులు పాల్గొని చౌటుప్పల పురవీధుల గుండా కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనం వద్ద నివాళులర్పించి ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, నాయకులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, కల్లూ రీ మల్లేష్ ,మాటూరు బాలరాజు, బూరుగు కృష్ణారెడ్డి ,ఎండి పాషా, గంగాదేవి సైదులు ,గోశిక కరుణాకర్ ఆనగంటి వెంకటేష్, విప్లవై వెంకటేష్, చింతల దామోదర్ రెడ్డి ,పాండు, చీర్క సంజీవరెడ్డి, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, కుమారుడు చింతల విప్లవ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి ,అవ్వారి గోవర్ధన్, రాగిరి కిష్టయ్య, అవ్వారి రామేశ్వరి, చీరిక అలివేలు, చింతల సుదర్శన్, బత్తుల విప్లవ్ ,ఉష్కాగుల రమేష్ ,జటంగి కృష్ణ, వేలాదిమంది కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది

# ఘనంగా కైట్ ఫెస్టివల్ కార్యక్రమం,

**చిట్యాల -మేజర్ న్యూస్**



సంక్రాంతి పండుగ సందర్భంగా యువజన కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏనుగు రఘుమా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వెలిమినేడు గ్రామంలో కైట్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ రైతుల పండుగ అని ,యువత సామాజిక కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంగుని చెరువు సర్పంచ్ కట్ట ఆశయ్య ,పిట్టంపల్లి సర్పంచ్ అందె అండాలు రాములు యాదవ్, వెలిమినేడు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కందాటి మహేందర్ రెడ్డి , సామిడి సాయి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

**చిట్యాల-మేజర్ న్యూస్**

మకర సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మున్సిపాలిటీ కార్మికులు వారు చేస్తున్న సేవలకు గుర్తుగా శుక్రవారం ఆరవ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జెరిపోతుల సత్యనారాయణ శాలువాలతో సత్కరించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులు నిత్యం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యం కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులతో పాటు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ మైనార్టీస్తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీకి రాష్ట్ర అధ్యక్షునిగా నిమ్మల జితేందర్ ఎంపిక.

**గుర్రంపోడ్ మేజర్ న్యూస్ :**



గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన నిమ్మల జితేందర్ తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్ సంఘాలకి తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ (౧+–వీ=జు×టా)కి రాష్ట్ర అధ్యక్షునిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా నిమ్మల జితేందర్ ను శుక్రవారం రోజున గుర్రంపోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి మరియు గుర్రంపోడ్ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మరెడ్డి యాదగిరిరెడ్డి పిట్టలగూడెం గ్రామ ఉపసర్పంచ్ మారపాక అంబేద్కర్ , గ్రామ శాఖ అధ్యక్షుడు మరెడ్డి లక్ష్మారెడ్డి ,పులకరం యాదయ్య , శ్రీనాథ్ రెడ్డి,బొల్లం సత్యనారాయణ, కలసి నిమ్మల జితేందర్ ను స్వగృహంలో షాలువతో సత్కరించారు

మునుగోడులో ముఖ్యమంత్రి కప్

# క్రీడాజ్యోతికి ఘన స్వాగతం

## క్రీడా స్ఫూర్తిని నింపుతూ భారీ ర్యాలీ




**మునుగోడు,మేజర్ న్యూస్:**
గ్రామీణ స్థాయి నుంచి ప్రపంచ స్థాయికి క్రీడాకారులను తయారు చేయాలని సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర క్రీడా సాధికారిక సంస్థ జీవనం కోసం క్రీడలు అనే నినాదంతో గ్రామీణ యువతలో క్రీడల పట్ల ప్రోత్సాహాన్ని పెంపొందించడానికి జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కప్ క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహిస్తోంది. గురువారం నియోజకవర్గ కేంద్రం మునుగోడు మండల కేంద్రానికి సీఎం కప్ టార్చ్ ర్యాలీ చేరుకోవడంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ర్యాలీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి, వయస్సు తో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవ్వాలనే రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పం అన్నారు. ముఖ్యమంత్రి కప్ క్రీడా జ్యోతి ర్యాలీకి స్వాగతం పలికిన వారిలో మునుగోడు ఇన్‌చార్జ్ తహసీల్దార్ నేలపట్ల నరేష్, నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, మునుగోడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ చింతనూరి వంశీ కుమార్, చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,నూతన సర్పంచ్ లు దాసరి గోవర్ధన్ యాదవ్, మాలుగు శ్రీను,గోపగోని పాపయ్య, కంభంపాటి జ్యోతి వెంకటేశ్వర్లు, జక్కలి రేవతి మహేష్,కదిరే లింగయ్య,మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, జిట్టగోని యాదగిరి, మాజీ సర్పంచ్ లు జాల వెంకన్న, నడింపల్లి యాదగిరి, బెల్లి పూర్ణ యాదవ్, జిట్టగోని సైదులు,దుబ్బ ప్రభాకర్, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**సింగారం సర్పంచ్ కుంభం అండాలు రవీందర్ రెడ్డి**

**ఎస్పిఎల్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేత**

**క్రీడాకారులకు జెర్సీలను అందజేసిన ఎస్.వి డవలపర్స్ ఛైర్మెన్ నేరటి బాలు యాదవ్ కు ప్రశంశలు**

**స్నేహ పూరిత వాతావరణంలో నిర్వహించిన సోమగోని నవీన్ కు ఘన సన్మానం**



**మునుగోడు,మేజర్ న్యూస్:**
యువకులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, రాష్ట్ర స్థాయి పోటీలలో తమ క్రీడా స్ఫూర్తిని చాటేలా ముందుకు సాగాలని సింగారం సర్పంచ్ కుంభం అండాలు రవీందర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రెండు రోజులపాటు నిర్వహించిన క్రికెట్ , వాలీబాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గురువారం మండలంలోని సింగారం గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో యువజన సంఘం నాయకుడు సోమగాని నవీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలతో కలిసి విజేతలకు నగదు బహుమతులతో పాటు షీల్డ్స్ లను అందజేసి, అభినందించి బహుమతులను అందజేశారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యువతను ప్రోత్సహించేందుకు గ్రామంలో క్రీడా పోటీలను నిర్వహించేందుకు అన్ని విధాలా సహకరిస్తామని తెలిపారు. గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన పాలకూరి వంశీని గ్రామ సర్పంచ్ తో పాటు, గ్రామ పెద్దలు శాలువాతో సత్కరించారు. క్రీడాకారులకు వెన్నుతట్టి ప్రోత్సహించి,జెర్సీలను అందజేసిన ఎస్ వి డవలపర్స్ ఛైర్మెన్ నేరటి బాలు యాదవ్ ను , స్నేహ పూరిత వాతావరణంలో క్రీడాకారులకు అండగా ఉంటూ క్రీడలను నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన యువ నాయకుడు సోమగోని నవీన్ కుమార్ ను గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చండూర్ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,ఉప సర్పంచ్ ఉప్పునూతల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు కోడి చంద్రయ్య, పోగుల జానకి ప్రకాష్, జిల్ల లక్ష్మమ్మ వెంకటేష్, మాజీ ఉప సర్పంచులు జంగం రాములు, వట్టి వెంకట్ రెడ్డి, బిల్డర్ పుట్లూరి రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు పిట్టల శ్రావణ్ కుమార్, గుర్రాల సురేష్, పగిల్ల శ్రీనివాస్, కోడి అర్జున్, ఉప్పునూతల శ్రీశైలం, యంపల్ల భీమయ్య, కుంభం సురేందర్ రెడ్డి, సోమగాని రమేష్, ఇండ్ల నాగరాజు, గుంటుల వెంకటేష్, పిట్టల రఘు, కుంభం దయాకర్ రెడ్డి, ఆపద్బాంధవ ట్రస్ట్ అధ్యక్షుడు పిట్టల వెంకన్న, రావుల నర్సింహ, కట్టుముళ్ళ శేఖర్ రెడ్డి, నకరికంటి చినముసిలి, ఎంపల్ల వెంకన్న, అధిక సంఖ్యలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలంలో భావోద్వేగాలకు లోనై ఎవ్వరైనా కూడా చట్టాన్ని అతిక్రమించి గొడవలు చేయాలని చూసినట్లైతే వారిపై చట్ట పరమైన చర్యలు

**అడవిదేవులపల్లి మేజర్ న్యూస్**



అడవి దేవులపల్లి మండల ప్రజలకు పోలీస్ వారి సూచన. మండలంలో భావోద్వేగాలకు లోనై ఎవ్వరైనా కూడా చట్టాన్ని అతిక్రమించి గొడవలు చేయాలని చూసినట్లైతే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని కేసు లు చేయడం జరుగుతుంది. మీరు చేసే చర్యల వలన ఘర్షణ వాతావరణం గ్రామంలో ఏర్పడి అమాయక ప్రజల ప్రాణాలు కానీ, ఆస్తులు కానీ కోల్పోయే అవకాశం ఉంది. కావున ప్రజలు ఈ విషయాలను గమనించి గొడవల జోలికి వెళ్లరాదని హెచ్చరించడం జరుగుతుంది. ఏ గొడవ జరిగిన పోలీస్ అడవిదేవులపల్లి వారు వీడియో మరియు ఫోటో గ్రాఫీ చేయడం జరుగుతుంది కావున గమనించగలరు.

## అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**అడవిదేవులపల్లి మేజర్ న్యూస్**
ఈరోజు మిర్యాలగూడ నియోజకవర్గం అడవిదేవులపల్లి మండలం బంగారు కుంట తండా గ్రామంలో అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్ బంగారు నాయక్ గొడుగు హనుమయ్య మోతిలాల్ తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**చిట్యాల-మేజర్ న్యూస్**
రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శుక్రవారం చిట్యాల తహసిల్దార్ విజయ కు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగోర్ల మోదీ రాందేవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ సామాజిక వర్గాలకు ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, మనిల్ ,రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ ఆలయ శాశ్వత నిధికి విరాళం

**చిట్యాల-మేజర్ న్యూస్**
చిట్యాల మండలం నేరడ గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయ శాశ్వత నిధికి భారతీయ జనతా పార్టీ నాయకుడు శంకరాచారి 50 వేల రూపాయలను శుక్రవారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా శంకరాచారి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరారు. అనంతరం ప్రతి ఒకరిలో ఆధ్యాత్మికం వైపు అడుగు వేయాలని, సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని అన్నారు. అనంతరం దంపతులను ఆలయ కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలోపాపని జనార్దన్, పిల్లలమర్రి లక్ష్మయ్య, ముషశీ శ్రీనివాస్, చెరుపల్లి గోవర్ధన్, గుర్రం బిక్షము,చెరపల్లి శ్రీనివాసులు, ప్రిన్స్ రమేష్ , శ్రీరామోజు నరేష్, ఐతరాజు రమేష్, కల్లూరి కిషోర్,వేణు, దామోదర్, మిర్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి



## - సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**
నార్కెట్ పల్లి పట్టణ కేంద్రంలో ఛాంపియన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'బాక్స్ క్రికెట్' క్రీడా ప్రాంగణాన్ని స్థానిక సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జేరిపోతుల భరత్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి యువతలో జోష్ నింపారు. కార్యక్రమంలో భరత్ కుమార్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తినిచ్చే పలు కీలక మండలంలోని యువత క్రీడల్లో అద్భుతమైన ప్రతిభను కలిగి ఉన్నారని, ఇలాంటి బాక్స్ క్రికెట్ వేదికలు వారి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి దోహదపడతాయని ఆకాంక్షించారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల్లో రాణించడం ద్వారా పట్టణానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఛాంపియన్స్ క్లబ్ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు, యువత పాల్గొన్నారు. ఆధునిక సౌకర్యాలతో బాక్స్ క్రికెట్ అందుబాటులోకి రావడం పట్ల క్రీడాకారులు హర్షించదగ్గ విషయమన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

## శివం రియల్ ఎస్టేట్స్ వ్యాపారి నామోజు రత్నాచారీ

**మునుగోడు,మేజర్ న్యూస్:**
యువత క్రీడల్లో రాణించాలనీ వారికి ఎల్లప్పుడూ నా ప్రోత్సాహం ఉంటుందని శివం రియల్ ఎస్టేట్ వ్యాపారి నామోజు రత్నాచారీ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా యువతను ప్రోత్సహిస్తూ మండలంలోని కొంపెల్లి గ్రామంలో వాలీబాల్ పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రథమ బహుమతి స్పై టీంకి 5016, ద్వితీయ బహుమతి యువసేన టీంకి 2516, తృతీయ బహుమతి ఈగల్ టీంకి 1016 రూపాయలు నగదును అందజేసి మెమెంటో షీల్డ్స్, కప్ లను క్రీడాకారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇలాంటి ఆట పోటీలు నిర్వహించినట్లయితే యువకులు ఉత్సాహంగా ఆరోగ్యంగా తయారవుతారని దీనికి తను అన్ని విధాలుగా సహకారం అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, మక్కెన అప్పారావు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ మాదరగోని యాదయ్య, జాల నాగరాజు, వడ్డేపల్లి శంకర్, జాల వెంకన్న, బోయపర్తి యాదయ్య, జాల మణి, మోగుదాల నరసింహ, స్వామి, మోగుదాల శంభు, నాంపల్లి కృష్ణ, బోయపర్తి సంజీవ, జీడిమడ్ల వెంకటేష్, జీడిమడ్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రామ సంస్కృతిని ఐక్యతను సంక్రాంతి పండుగ క్రీడలు పెంచుతాయి:

## కోరటికల్ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య

**మునుగోడు,మేజర్ న్యూస్:**



గ్రామ సంస్కృతిని, ఐక్యతను సంక్రాంతి పండుగ క్రీడలు పెంచుతాయి అని కోరటికల్ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని కొరటికల్ గ్రామంలో ముగ్గుల పోటీలు, వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీలను నిర్వహించారు. క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులకు బహుమతులను గురువారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడలవైపు ఆకర్షితులై ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతి సంవత్సరం కూడా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందుల అంజయ్య, వార్డు సభ్యులు దండు లింగయ్య, అద్దంకి భారతమ్మ, వల్లూరు నరేష్, మాదిరెడ్డి దేవకమ్మ, చింతపల్లి సుశీల, పోలేపల్లి సుజాత, కుర్పాటగిరి అద్దంకి వెంకన్న, యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నాయకునికి పరామర్శ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:**



నార్కట్‌పల్లి మండలం ఎనుగులధోరి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పన్నాల మల్లారెడ్డి ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి పడిపోవడంతో నల్గొండ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సందర్భంగా వారిని పరామర్శించినఉప సర్పంచ్ పులిజాల నర్సింగ్ రావు, మాజీ డైరెక్టర్ పన్నాల యాదిరెడ్డి ఉపాధ్యక్షులు పన్నాల దయాకర్ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మల్లారెడ్డి త్వరగా కోలుకోవాలని కోరారు.

# ఎస్సై. పందిరి విష్ణు సన్మానించిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్ :**



నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండల కేంద్రానికి నూతనంగా విధులు నిర్వహిస్తున్న ఎస్సై. పందిరి విష్ణు ను ఎమ్మార్పీఎస్ నకిరేకల్ కాంసెన్సీ ఇన్చార్జి చింత సైదులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లింగాల యాదయ్య, బందల బిక్షం, గద్దపాటి సైదులు, దళిత సంఘాల రాష్ట్ర నాయకులు చింత లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి ఎస్సై పందిరి విష్ణు ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల అందజేత

**మునుగోడు,మేజర్ నల్యూస్:**



సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని గుండ్లోరి గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లం మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ మహిళలకు ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో ముగ్గుల పోటీలు నిర్వహించాం అన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారందరికీ బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ముగ్గుల పోటీలకు ఆర్థిక సహకారం అందించిన బొల్లం వెంకటేష్, బీజేపీ గ్రామ అధ్యక్షుడు సురేష్, వార్డు మెంబర్లు జంగిలి నాగరాజు, పల్లెబోయిన సైదులు, పల్లెబోయిన దుర్గ శ్రీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా పోరాటాల రథసారధి నూరేళ్ల సిపిఐ పార్టీ.

## -సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

**చౌటుప్పల్,మేజర్ న్యూస్:**



వందేళ్ళ ఘనమైన చరిత్ర కలిగి, ప్రజా ఉద్యమాల సారధిగా నిలిచిన పార్టీ సిపిఐ అని జూ× జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ, సిపిఐ నూరేళ్ల చరిత్రను గ్రామ గ్రామాన ప్రచారం చేస్తూ నిర్వహిస్తున్నటువంటి బస్ జాత చౌటుప్పల్ కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజపుభారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన ఏకైక రాజకీయ పార్టీ రాజకీయ పార్టీ సిపిఐ అని, బ్రిటిష్ వారు నుండి మన దేశానికి విముక్తి కొరకు వీరోచితమైన పోరాటం చేసి బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురై ఆనాడు నిషేధానికి గురైన పార్టీ సిపిఐ అని, పార్టీ నేతలపై అనేక కుట్ర కేసులు పెట్టి,అనేక మందిని జైల్లో నిర్బంధించారని, అయినప్పటికీ వెనుకడుగు వేయకుండా ఈ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర ప్రా అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్ర బాగాన నిలిచిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఈ దేశంలో పేద ప్రజల గొంతుకగా నిలుస్తూ ప్రజాఉద్యమాలే ఊపిరిగా, 100 సంవత్సరాలలో ఎన్ని ఆటుపోట్లు అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడగలిగామని, అనేక రాజకీయ పార్టీలు వస్తూ పోతూ ఉంటాయి కానీ కమ్యూనిస్టు పార్టీ మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతుందని వారు ఉన్నారు. చట్టసభలలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడం మూలాన కార్పొరేట్ శక్తులు ఆగడాలు మితిమీరి పోయాయని, దేశంలోని సహజ సంపదను కార్పొరేట్లకు పంచిపెట్టే విధానాలను ఈ పాలక ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయని, వీటిని ప్రజాస్వామ్యవాదులు కమ్యూనిస్టులు తిప్పి కొట్టాలని అన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి ఎమ్మెల్సీ నెల్లికండి సత్యం సత్యం రాష్ట్రంలో మళ్లీ కమ్యూనిస్టు ఉద్యమాల్ని బలపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో తమ కార్యచరణ కొనసాగుతుందని, త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు బలమైన ప్రజా ఉద్యమం నిర్మిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తమ బాధ్యతగా స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం బాల నరసింహ మాట్లాడుతూ, దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి దేశంలో దళిత మైనార్టీ వర్గాలపై దాడులు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయని, అంటరానితనం కుల, మతాల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చులు పెట్టే ప్రయత్నాలు పాలకపక్షాలు కొనసాగిస్తూనే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురిమిద్దె శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి,బచ్చనగోని గాలయ్య,ఎండి ఇమ్రాన్, బోడ సుదర్శన్,దుబ్బాక భాస్కర్, పగిల్ల మోహనరెడ్డి,కలకొండ సంజీవ, కొండూరి వెంకటేష్,పిల్లి శంకర్,ఉడుత రామలింగం,టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్, రొండి నర్సింహ, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ తో.. లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం

## -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**రాజపేట, మేజర్ న్యూస్**

విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో లో వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం రాజపేట మండలం దూదివెంకటాపురం గ్రామంలో రూ. 4 కోట్ల వ్యయంతో నూతన విద్యుత్ సబ్- స్టేషన్ నిర్మాణానికి ఎమ్మెల్యే అయిలయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ దేననిన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్య గౌడ్,మహేందర్ గౌడ్,ఇంజ నరేష్,గుల్లెన అయిలయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తహసిల్దార్ అనిత, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమం.

**కోదాడ (మేజర్ న్యూస్)**




రాష్ట్ర పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత కార్యక్రమాలు, అరైవ్-ఎలైవ్ ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరడం లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల సందర్భంగా కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం నందు, ఎమ్మార్వో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలను నందు ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యం చేరడం పోలీస్ శాఖ లక్ష్యమని అన్నారు. సురక్షిత గమ్యం చేరడం కోసం ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, సీటు బెల్టు ధరించాలని, మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు. జాగ్రత్త లు పాటించకపోవడం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు, ఆయా కార్యాలయాల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా విడుదల.

**కోదాడ (మేజర్ న్యూస్ )**

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఫోటోతో కూడిన ఓటరు జాబితా ను మున్సిపల్ కమిషనర్ రమాదేవి కార్యాలయ అధికారులు సిద్ధంగా కలిసి విడుదల చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 35 వార్డులలో 91 పోలీస్ స్టేషన్లను గుర్తించామని తెలిపారు. ఓటర్ల ఫోటో జాబితాను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో,ఆర్డీవో కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రమేష్, అనిత, సోమయ్య, రాజయ్య, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# శౌర్యం,త్యాగం, ధర్మపోరాటానికి ప్రతీక ఝాన్సీ రాణి లక్ష్మిబాయి

**చౌటుప్పల్, మేజర్ న్యూస్ :**

శౌర్యం,త్యాగం, ధర్మపోరాటానికి ప్రతీక ఝాన్సీ రాణి లక్ష్మిబాయి అని సామాజిక కార్యకర్త చినుకని యువరాజు అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన శిక్షణ కేంద్రంలో సాహితి సిస్టమ్స్ ఆధ్వర్యంలో వీరనారి ఝాన్సీ రాణి లక్ష్మిబాయి 192వ జయంతి సందర్బంగా శిక్షణ కేంద్రంలో ఆమె చిత్రపటానికి నిర్వాహకులు గంజి శ్రీరాములు పూలమాల సమర్పించి ఘనంగా నివాళు లార్పించారు.కార్యక్రమంలో నిర్వాహకులు కత్తుల జైపాల్,శిక్షకురాలు బి శ్వేత, అనిత విద్యార్థులు పాల్గొన్నారు.

# రాణిలక్ష్మిబాయి జీవిత చరిత్ర విద్యార్థికి ప్రేరణ దాయకం

**-చౌటుప్పల్, మేజర్ న్యూస్:**

స్వాతంత్ర్య పోరాటంలో మహిళల ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి స్ఫూర్తిదాయకం అని గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని విద్యానగర్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో వీరనారి ఝాన్సీ లక్ష్మిబాయి 192వ జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్బంగా విద్యార్థులు రాణి లక్ష్మిబాయి జీవితం, ఆమె మరణం,యుద్ధంలోని పాత్రను ప్రతిబింభించే సాంస్కృతిక కార్యక్రమలు ప్రదర్శన చేశారు.ఆయన మాట్లాడుతు.. విద్యార్థుల్లో దేశభక్తి, ధైర్యం, నాయకత్వ గుణాలను పెంపోదించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో అధ్యాపక బృందం,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు పూజలు.

**చింతపల్లి మేజర్ న్యూస్.**



గోడకొండ్ల రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరికొండ మణికంఠ స్వామి దేవాలయంలో బుధవారం సందర్భంగా అయ్యప్పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం చేశారు. గురుస్వాములు జగతయ్య, ప్రవీణ్ శర్మ, ప్రతాప్ కుమార్, జంగయ్య , అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు. అదేవిధంగా శ్రీ శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయంలో నవంబర్ 17 నుండి జనవరి 8వ తేదీ వరకు ప్రతిరోజు అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చైర్మన్ కనిగిరి. గోవర్ధన్ , అయ్యప్ప గురుస్వాములు తెలిపారు.

# ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్

**రాజపేట,మేజర్ న్యూస్:**

రాజాపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీరాముల ఎల్లమ్మ మృతి చెందగా.వారి కుటుంబ సభ్యులను రాజపేట ఉపసర్పంచ్,స్వాతి చికెన్ సెంటర్ నెమిలె కేదారి గౌడ్ పరామర్శించి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నెమిలె మహేందర్,ఎర్రగోకుల కృష్ణ,చింతల కోటయ్య,చింతల రవీందర్,కూతురు లింగం,కొత్త కనకయ్య,ఎర్రగోకుల వినోద్,సట్టు రవీందర్, మహేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

తుంగతుర్తి మేజర్ న్యూస్



సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు, సబ్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ లు సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ని సూర్యా విలేఖరి పల్లా సత్యనారాయణ తో కలిసి తుంగతుర్తి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రికల యొక్క ప్రాముఖ్యత అత్యంత కీలకమైనదని అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రజాదరణ పొందుతున్న సూర్య తెలుగు దినపత్రిక మరింత ప్రజాదరణ పొందుతూ విలువైన జర్నలిజాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం సూర్య దినపత్రిక యాజమాన్యానికి సర్కిల్ పరిధిలోని 3మండలాల సూర్య విలేకరులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమంలో హోంగార్డు రవి పాల్గొన్నారు.

# విలువలకు నిలువెత్తు ప్రతిరూపం సూర్య తెలుగు దిన పత్రిక.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ బొల్లికొండ సైదులు...

చివ్వేంల, మేజర్ న్యూస్.



పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య తెలుగు దిన పత్రిక పని చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దేవరం శ్రీనివాస్ రెడ్డి.సర్పంచ్ బొల్లికొండ సైదులు కోరారు.గురువారంమండల పరిధిలోని గుంజలూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలోసూర్య తెలుగు దిన పత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సూర్య తెలుగు దిన పత్రిక రిపోర్టర్ బొల్లికొండ సతీష్ ఆధ్వర్యంలో వారు ఆవిష్కరించి. మాట్లాడారు. సూర్య తెలుగు దిన పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పేద ప్రజలకు నిత్యం సూర్య యాజమాన్యం అండగా ఉండాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సూర్య ప్రతినిధులు ముందడుగు వేయాలని ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరేలా చూడాలని అన్నారు.ఎల్లప్పుడు వాస్తవాలను ప్రతిబింబించాలని వాస్తవాలు రాయాలని సూచించారు. ప్రభుత్వపరంగా సూర్య దినపత్రికకు తమ వంతు సహకారం ఉంటుందని పార్టీ వర్గాలు కూడా సహకారం అందిస్తాయని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ జిల్లా అధికారి వద్దే శ్యామ్ సుందర్ రెడ్డి,పీ ఆర్ టి యు క్రమశిక్షణ వైస్ చైర్మన్ బొల్లికొండ కోటయ్య,ఉప సర్పంచ్ పావని మహేష్,మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, మాజీ నీటి సంఘము అధ్యక్షుడు వీరబోయిన వీరయ్య యాదవ్,మండల కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సుంకరి ఉపేందర్,మాజీ ఉప సర్పంచ్ పెద్ది అంజయ్య, వార్డు మెంబెర్ కొప్పు సైదులు,వీరబోయిన అశోక్ ,కొప్పు వీరస్వామి,దారోజు కోటయ్య చారి, యక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి,కొనకంచి శ్రీనివాస్,పరాల ముత్తయ్య,జటంగి సైదులు,తాడూరి నాగార్జున,వలిశెట్టి ఆంజనేయులు,కొప్పు భద్రాద్రి, పెదపోలు విష్ణు మూర్తి,తండ సతీష్,కొప్పు శివ,మొలుగూరి అనిల్,బొల్లికొండ సందీప్,గ్రామ సిబ్బందితదితరులు పాల్గొన్నారు...

# ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి..

చివ్వేంల,మేజర్ న్యూస్.



అరైవ్ ఎలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం లో భాగంగా శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలో ని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఉద్యోగులకు స్థానిక పౌరులకు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అజాగ్రత్త వల్ల అధిక ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించి ప్రమాదాల నుండి రక్షణ పొందాలని ఎస్సై మహేశ్వర్ సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని కోరారు. వీటి వినియోగం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రస్తుత సమాజంలో అధికంగా యువత రోడ్డు ప్రమాదాల బారినపడి అర్థాంతరంగా మరణిస్తున్నారని కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తల్లిదండ్రులకు శోకం మిగులుతుందని గుర్తు చేశారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ బాధ్యతగా ఉండాలని రోడ్డుపై ఒక క్రమ పద్ధతిలో వాహనాలను నడపాలని ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని కోరారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి చంద్రశేఖర్, అదనపు ఎస్ ఐ రత్నం, ఏపీఎం వెంకయ్య,సీసీలు చందు నాయక్, సైదులు, హెడ్ కానిస్టేబుల్ లింగయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు...

# నేషనల్ డ్రాయింగ్ కాంపిటేషన్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించినకాపుగలు విద్యార్థులు.

కోదాడ (మేజర్ న్యూస్)

కోదాడ మండలం పీఎం శ్రీ కాపుగల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులు నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్లో యర్రగాని అస్మిత,పెద్ది లాస్య, మా లోతు మానస, సిల్వర్ మెడల్,బాడిశ అంజలి, రుంజ అక్షిత సిల్వర్ మెడల్స్ ను సాధించినట్లు సిల్వర్ మెడల్స్ ను సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ తమలపాకుల సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి.

కోదాడ (మేజర్ న్యూస్)

కోదాడ పట్టణంలో బుధవారం ఇందిరాగాంధీ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం క్రాస్ రోడ్‌లో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, పిసిసి డెలికేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి బాల్రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు లిక్కి మోహన్ రావు యాదవ్, కొండల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, గంధం యాదగిరి, షేక్ ఫయాజుద్దీన్, కె లక్ష్మీనారాయణ,ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుడుముల రాంబాబు, చింతలపాటి శ్రీనివాసరావు, బాగ్దాద్, వెంకటేశ్వర్ రెడ్డి, కామల్ల ప్రవీణ్, కంపాటి పుల్లయ్య, షేక్ జహీర్, పవన్, దావల్, శోభన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మ నిర్భరతను పెంపొందించేందుకే ఇందిరా మహిళా శక్తి పథకం.

కోదాడ (మేజర్ న్యూస్)

ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మనిర్భరతను పెంపొందించేందుకే నని మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. కోదాడపట్టణంలోని తిరుమలహాస్పిటల్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన సరిత ఫ్యాషన్ డిజైనింగ్ షాపును మున్సిపల్ కమిషనర్ రమాదేవి బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలు ముందుకు వస్తే కుటుంబం, సమాజం ముందుకు సాగుతుంది అని పేర్కొన్నారు. ప్రాంతీయ మహిళల్లో ఉత్తేజాన్ని నింపింది అన్నారు.నమిత మెప్మా మహిళా సంఘానికి చెందిన సభ్యురాలు సోమపంగు సైదమ్మ ప్రోత్సాహంతో ఏర్పాటు చేసిన ఈ షాప్ ప్రారంభోత్సవంలో సీఓ వెంకన్న, డాక్టర్ ప్రమీల, అర్చన, చంద్రిక, జ్యోతి, అరుణ, పర్వీన్, దుర్గ, ధనలక్ష్మి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

## ఎస్సై క్రాంతి కుమార్

తుంగతుర్తి మేజర్ న్యూస్

రోడ్డు భద్రత మహా ఉద్యమ అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తుంగతుర్తి పోలీసుల ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో గల సామాజిక వైద్య కేంద్రం నందు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదని ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించాలని సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. వ్యక్తిగత జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని కోరారు. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే వారి కుటుంబం రోడ్డున పడుతుందని దిక్కులేని వారవుతారని అన్నారు.



# సంతు సేవలాల్ మందిరం నిర్మాణస్థలం పర్యవేక్షణ

## ఎమ్మెల్సీ ,ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతవాత్ శంకర్ నాయక్

మిర్యాలగూడ మేజర్ న్యూస్:



తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మద్దిమడుగు ఆంజనేయ పుణ్యక్షేత్రం సమీపంలో గిరిజనుల ఆరాధ్య దైవము శ్రీ సంతు సేవలాల్ మందిరం నిర్మాణ స్థలం పర్యవేక్షణ కార్యక్రమంలో తెలంగాణ శాసనమండలి సభ్యులు, ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతవాత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలోని స్థలాన్ని పరిశీలించి మందిర నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయవలసిందిగా అధికారులను కోరారు. అనంతరం అచ్చంపేట,దేవరకొండ, నియోజక వర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ, బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములనాయక్,మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ డి.రాములు నాయక్ లతో కలిసి శంకర్ నాయక్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధి సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట మేరకు మద్దిమడుగులో గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత సేవాలాల్ మందిర నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించేందుకు తమను పంపించడం జరిగిందన్నారు. స్థల సేకరణ అనంతరం శ్రీ సంత్ సేవాలాల్ దేవాలయం నిర్మాణ పనులను ప్రారంభించి సకాలంలో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. సేవాలాల్ మందిర నిర్మాణానికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిరిజనుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులతో పాటు స్థానిక సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు పంపిణీ

మిర్యాలగూడ(మాడ్గులపల్లి) మేజర్ న్యూస్:



సంక్రాంతిసందర్భంగాడీవైఎఫ్ఐ,ఐద్వాఆధ్వర్యంలోమండలం లోనిబొమ్మకల్ గ్రామంలో ముగ్గులపోటీలునిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలు ప్రథమ బహుమతి డి.పావని,ద్వితీయ బహుమతి లశ్విత,తృతీయ బహుమతి రేణుక,చతుర్ధ బహుమతి శిరీషగెలుపొందగా. గణపతివారిగూడెంలోనిర్వహించినముగ్గులపోటీలలో ప్రథమ బహుమతి శ్రావణి, ద్వితీయ బహుమతి గణపతి జ్యోత్స్న, లాస్య, తృతీయ బహుమతికవితగెలుపొందారు.ముగ్గులపోటీలలోగెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి దాత మెండు కొండల్ రెడ్డి,ద్వితీయ బహుమతి దాత మాజీ సర్పంచ్ బొమ్మకంటి సైదమ్మ అంజమ్మ, తృతీయ బహుమతి దాత ఉప సర్పంచ్ పెరుమాళ్ళ రజిత మోహన్, తృతీయ బహుమతి డీవైఎఫ్ఐ గ్రామ శాఖ, అందజేయగా ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ దాత కీ.శే.వడ్డె ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు వడ్డే శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్,డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,మండల కార్యదర్శి ఎలిజాల రమేష్, ఐద్వా మండల కార్యదర్శి తంగెళ్ళ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారి సేవలో మిర్యాలగూడ వాసులు

మిర్యాలగూడ మేజర్ న్యూస్:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కలియుగ దైవంగా కీర్తి గడించిన తిరుమల తిరుపతి క్షేత్రం హిందువులకు అద్భుతమైన పుణ్య క్షేత్రం, శ్రీ వెంకటేశ్వర స్వామి కలియుగ దైవంగా భావించిన హిందువులు తరచూ తిరుమలకు వెళ్లి వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. అలాంటిది కలియుగ దైవంగా పేరొందిన శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉంటూ వారం రోజులపాటు భక్తులకు శ్రీవారి చెంత సేవ చేసే అవకాశం రావడం మాటలలో వర్ణించలేని మధురానుభూతి అని మిర్యాలగూడ భక్తులు అభిప్రాయపడ్డారు.

### వర్ణించలేనిఅనుభూతి: టంగుటూరి లోహిత

నేను మొదటి సారి భర్త రాజారాంతో కలిసి శ్రీవారి సేవకు వెళ్లాను. వారం రోజుల పాటు స్వామి వారి చెంతన భక్తులకు సేవలు అందిం చడం ఎంతో సంతోషంగా ఉంది. స్వామి వారి ఆలయం ప్రధాన ద్వారం వద్ద ఒక రోజు సేవకు అవ కాశం లభించడం.. అక్కడ భక్తులకు సేవ చేయడం ఎంతో అనుభూతిని మిగిల్చింది. వీలైతే ప్రతి సంవ త్సరం శ్రీవారి సేవకు వెళ్లాలనుకుంటున్నాను.

### నాలుగోసారి సేవకువచ్చాను:మిట్టపల్లి జ్యోతి

నేను భర్త విజయ భాస్కరావుతో కలిసి నాలుగో సారి శ్రీవారి సేవకు వచ్చాను. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు వివిధ రకాల సేవల్లో పాల్గొన్నాం. భక్తులకు భోజనాలు వడ్డించడం. ద్వారాల వద్ద భక్తులను సహాయం అందించడం, క్యూ లైన్లలో భక్తులకు పాలు వంటివి పంపిణీ చేయడం వంటి సేవల్లో పాల్గొన్నాం. ఎన్ని సార్లు స్వామి వారి సేవలో పాల్గొ న్నప్పటికీ. మొదటి సారి పాల్గొన్న అనుభూతే కలుగుతోంది.

### తిరుమలలో శ్రీవారి సేవ ఆధ్యాత్మిక తోవ

భక్తులకు సేవ చేసేందుకు తితిదే అవకాశం కల్పి స్తోంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అనేక మంది భక్తులు ఆన్ లైన్ లో ముందస్తు బుకింగ్ చేసుకుని శ్రీవారి సేవకు తరలి వెళ్తున్నారు. వారం రోజుల పాటు తమ ఇష్టదైవం చేరువలో సేవ చేస్తూ.. చివరిగా స్వామిని దర్శించుకుని.. తనివి తీరుతున్నారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన భక్తుల బృందం తిరుమల తిరుపతి శ్రీవారి సేవకు వెళ్లడం జరిగింది.బృంద లీడర్ కీర్తి అశోక్ ఆధ్వర్యంలో శ్రీవారి సేవకు వెళ్లిన మిర్యాలగూడకు చెందిన మహిళలు తను అనుభవాలను సూర్య తో పంచుకున్నారు.

### ఎన్నిసార్లు వెళ్లినా తనివి తీరదు:గుండా సునీత

నేను మా బృందం సభ్యులు మందితో సేవకు కలిసి శ్రీవారి వచ్చాను. మూడో సారి శ్రీవారి సేవలోపాల్గొనడంనాఅదృష్టంగా భావిస్తున్నాను . స్వామి వారి దర్శనమే ఓ భాగ్యమైతే వారం రోజుల పాటు ఆ క్షేత్రంలో ఉండి.. శ్రీవారి సేవలో పాల్గొనడం మహాభాగ్యం. ఇక్కడికి సేవకు ఎన్ని సార్లు వచ్చినా తనివి తీరదు. సేవలేని సమయాల్లో చుట్టు పక్కల ప్రాంతాలలోని పుణ్యక్షేత్రాలను చుట్టి వస్తున్నాం.

# అబద్ధపు వాట్సాప్ గ్రూప్ మేసేజ్ లను నమ్మి మోసపోవద్దు

మిర్యాలగూడ (మాడ్గులపల్లి/ వేములపల్లి) మేజర్ న్యూస్:

ఫోన్ పే లో వచ్చే లింకును ఓపెన్ చేసి ఇతరులకు లింక్ షేర్ చేయడం తో





రూ.5 వేలు వస్తా యనేది పూర్తి అవాస్త వామని మిర్యా ల గూడ డివిజన్ మాడ్గులపల్లి, వేముల పల్లి, ఎస్ఐ లు కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, తెలిపారు. శుక్రవారం స్థానికంగా ఎస్ఐ లు మాట్లాడుతూ గత రెండు రోజులుగా సోషల్ మీడియా వాట్సప్ వేదికగా ఫైబర్ క్రైమ్ నేరస్తులు వాట్సాప్ గ్రూపు లలో మెసేజ్ లు చేస్తున్నారన్నారు. వాట్సప్ లో వచ్చే ఇలాంటి ఫేక్ లింక్ లు చాలా ప్రమాద కరమని ఎవరు ఈ లింకులను టచ్ చేయకుండా ఫైబర్ నేరగాళ్ల చేతులకి వెళ్లకుండా తమను తామురక్షించుకో వాలన్నారు.పొరపాటునఈలింకులను టచ్ చేస్తే సైబర్ నేరగాళ్లకు దొరికి పోయినట్లేనని, దీంతో తమ బ్యాంకు ఖాతాలోనిడబ్బులుపోవడమేకాకుండా ఫోన్లు హ్యాక్ అయ్యే అవకాశం ఉందన్నారు.మాడ్గులపల్లి,వేములపల్లి మండలాలలోని ప్రజలు ఇలాంటి సైబర్ క్రైమ్ నేరగాళ్లు పంపించే వాట్సప్ మెసేజ్ లను నమ్మవద్దని ఇప్పటి వరకు ఎవ్వరికీ ఎలాంటి డబ్బులు రాలేదు, రావు అని మీరు మోసపోవడమే కాకుండా ఇతర గ్రూప్ లకి పంపించి వారిని సైతం మోసపోయేట్టు చేయవద్దని విజ్ఞప్తి చేశారు.

# పండగపూట ప్రజాసేవలో సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి

మిర్యాలగూడ(మాడ్గులపల్లి) మేజర్ న్యూస్:

పాడి పంటలు సమృద్ధిగాఉండి ప్రజలందరూ సుఖసంతోషాతో జరుపుకునే సంక్రాంతి పండుగ పూట మిర్యాలగూడ నియోజవర్గం,మాడ్గులపల్లిమండలం,ఇస్కబావిగూడెం,గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగాఆలయపురోహితునికి కి రూ 10వేలు, నగదు అందజేశారు. విద్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామం లోనిపేదవిద్యార్థుల విద్యను ప్రోత్సహించేందుకు గాను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కల్లూరి గోపమ్మ – బాబురెడ్డి దంపతుల ప్రథమ కుమారుడు కల్లూరి శ్వేత– సంతోష్ రెడ్డి దంపతులు అందించిన ఆర్థిక సహాయంతో గ్రామంలోని13మందివిద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.8 వేల చొప్పున 1 లక్ష 4 వేలుచొప్పున నగదు,తోపాటు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బీరువా కొనుగోలుకు రూ.6వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కల్లూరి అనిత వెంకట్ రెడ్డి మాట్లాడు తూ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి పాఠశాలలో విద్యానిభ్యసించే పేద విద్యార్థులకుఅవసరమైన సదుపాయాలు కల్పించేందుకు కల్లూరి.శ్వేత – సంతోష్ రెడ్డి దంపతులుముందుకురావడంఅభినందనీయమన్నారు.గ్రామ అభివృద్ధికిగ్రామప్రజలురాజకీయాలకు పార్టీలకు అతీతంగా ఆలోచించి గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని ఆమె కోరారు. గ్రామంలో బడి తోపాటు గుడి అభివృద్ధికి రామాలయంలో నిత్యం పూజలు చేసేందుకు గాను తన వంతుగా పురోహితునికి రూ.10 వేలు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపుర ప్రముఖులు కల్లూరి గోపమ్మ బాబురెడ్డి, మంచికంటి నాగిరెడ్డి, మంచికంటి పద్మారెడ్డి, కల్లూరి సునీత– శ్రీనివాస్ రెడ్డి, పుట్ట రాజయ్య, పుట్ట సురేష్, నల్లగంతుల రవి, రాచూరి సైదులు, గద్దం శ్రవణ్, అంగన్వాడి టీచర్ పుల్లెంల అనిత, తోపాటు గ్రామస్తులు అంగన్వాడి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉన్నత చదువులు, ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం..అంతర్ రాష్ట్ర నిందితుడిని అరెస్టు చేసిన చింతపల్లి పోలీసులు .

విదేశాల్లో ఉన్నత చదువులు చదివిస్తానని, అక్కడే ఉద్యోగాలు ఇప్పిస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి భారీగా డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్న




అంతర్ రాష్ట్ర నిందితుడిని చింతపల్లి పోలీసులు అరెస్టు చేసినట్లు అడిషనల్ ఎస్పి జి. రమేష్ తెలిపారు. .ముప్పాళ్ల. లీలా కృష్ణ తండ్రి వెంకట్రావు, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి ప్రైవేట్ ఉద్యోగి, గ్రామం బండారుపల్లి,తాడికొండ మండలం,గుంటూరు జిల్లా,ఆంధ్రప్రదేశ్.నిందితుని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులివి :1.ఒక ల్యాప్‌టాప్2.మూడు స్మార్ట్ ఫోన్లు3.వివిధ బ్యాంకులకు చెందిన డెబిట్ కార్డులు. జిల్లాలో నిరుద్యోగ యువతను లక్ష్యంగా చేసుకొని "విదేశాల్లో ఉన్నత చదువులు, మంచి ఉద్యోగాలు" అనే ఆశ చూపి మోసం చేసిన ఘటన చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది.నల్లగొండ జిల్లా పోలేపల్లి రాంనగర్‌కు చెందిన కోయలకార్ .కరుణభాయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె కుమారుడిని విదేశాలకు పంపించి ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకొని మోసం చేశారనే ఆరోపణలపై చింతపల్లి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఈ కేసును లోతుగా విచారిస్తుండగా, ముప్పాళ్ల .లీలా కృష్ణ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించగా, ఇతడు నల్లగొండ, వరంగల్ జిల్లాల్లో పలువురు విద్యార్థుల నుండి భారీ మొత్తంలో డబ్బులు తీసుకొని ఇదే తరహా మోసాలకు పాల్పడినట్లు ,పట్టుబడిన నిందితుడు గతంలో విదేశాల్లో ఉద్యోగం చేసి అక్కడి పరిచయాలను ఉపయోగించుకొని, భారతదేశానికి వచ్చిన అనంతరం చెడు వ్యసనాలకు అలవాటుపడి సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ మోసాలకు పాల్పడ్డాడని విచారణలో వెల్లడైంది. విదేశాలకు వెళ్లాలని ఆసక్తి చూపుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులను నమ్మించి ఇప్పటివరకు మొత్తం 8 మంది నుండి సుమారు రూ.85 లక్షల వరకు తీసుకొని మోసం చేసినట్లు గుర్తించారు.ఈ విదంగా సంపాదించిన డబ్బులతో నిందితుడు కొంత డబ్బును విలాసాలకు , జల్సాలకు ఖర్చు పెట్టినాడు.మాల్ గ్రామం మర్రిగూడ రోడ్డులో అనుమానాస్పదంగా సంచరిస్తున్న నిందితుడిని గుర్తించిన చింతపల్లి పోలీసులు అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో అతని వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితుడిపై ఇప్పటికే మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ , వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చీటింగ్ కేసులు నమోదై ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ కేసులో నేరస్థుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించి ప్రతిభ కనబర్చిన నాంపల్లి సీఐ శ్రీ డి.రాజు, చింతపల్లి ఎస్ఐ శ్రీ ఎం.రామ్మూర్తి , చింతపల్లి పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. ఈసందర్భంగా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ యువతను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగాలు ఇప్పిస్తామని, ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగాల్లో నియామకాలు చేయిస్తామని మోసగాళ్లు నమ్మిస్తున్నారని తెలిపారు. ఉద్యోగాల పేరుతో ముందస్తుగా డబ్బులు అడగడం, నకిలీ నియామక పత్రాలు చూపించడం, వాట్సాప్ లేదా ఫోన్ కాల్స్ ద్వారా తప్పుడు హామీలు ఇవ్వడం వంటి పద్ధతులతో అమాయకులను మోసం చేస్తున్నారని హెచ్చరించారు.ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యోగాలకు సంబంధించిన సమాచారం అధికారిక నోటిఫికేషన్లు, గుర్తింపు పొందిన సంస్థలు, ప్రభుత్వ వెబ్‌సైట్ల ద్వారానే పొందాలని సూచించారు. ఉద్యోగం పేరుతో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే అప్రమత్తమై సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇలాంటి మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి అరెస్టు చేస్తామని హెచ్చరిస్తూ, జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత జాగ్రత్తగా ఉండి మోసాలకు గురికాకుండా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు, నిరుద్యోగ యువత విజ్ఞప్తి చేశారు.

# విద్యాధికారిగా మంజూష రాణి

**తుర్కపల్లి, మేజర్ న్యూస్**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్లెల మంజూష రాణి మండల విద్యాశాఖ అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను శుక్రవారం మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పలు యూనియన్ మండల బాధ్యులు పాల్గొని నూతన ఎంఈఓ ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థను మరింత ప్రతిష్ట చేయు మండలాన్ని విద్యారంగంలో ప్రముఖ స్థానం ఉండేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టియు మండల అధ్యక్షుడు బాసెట్టి విష్ణు ,ప్రధాన కార్యదర్శి సంకేపల్లి సంపత్ రెడ్డి ,డిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిందం మహేష్, ప్రధాన కార్యదర్శి కర్రే శ్రీశైలం, కాటబత్తిని అంబదాసు ,ఎంఆర్సి సిబ్బంది శ్రీనివాస్ ,నవిత ,జహంగీర్ పాల్గొన్నారు

# కాంగ్రెస్‘ఎన్నికల నాటకాలకు మోసపోవద్దు

**మిర్యాలగూడ మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు పట్టణ ప్రజలను మభ్యపెట్టిమరోసారిమోసం చేసేందుకుసరికొత్తకజిమ్మిక్కులతో ముందుకువస్తున్నారనిపట్టణప్రజలు కాంగ్రెస్ పార్టీకపటనాటకాలనుఎండ గట్టాలనిబిఆర్ఎస్,రాష్ట్రనాయకులు నల్లమోతు సిద్ధార్థ కోరారు.శుక్రవారం స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీఆడుతున్న ప్రమాదకరమైన రాజకీయ క్రీడలపై ప్రజలుఅప్రమత్తంకావాలని,మున్సిపల్ ఎన్నికలలోలబ్ధిపొందేందుకు పేద ప్రజల ఆశలతో కాంగ్రెస్ నాయకులు చలగాటమాడుతున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగాఅధికారిక ప్రకటన లేని‘ ఇంది రమ్మఇల్లు,ఇంటిస్థలంకోసందరఖాస్తు చేసుకోవాలనిఇళ్లు,ఇంటిస్థలాలు ఇస్తామంటూ పచ్చి అబద్ధాలను ప్రచారంచేసి పట్టణ ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారన్నారు.ప్రభుత్వం నుండి ఎలాంటి అధికారిక ఉత్తర్వులులేనప్పటికీ పండగ పూట పట్టణ ప్రజలను ఇబ్బందులు పెట్టేందుకు దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తీసుకు రావాలని నిబంధనపెట్టడంతోసెలవు దినాలలలో సర్టిఫికెట్ల కోసం పేద ప్రజలుప్రభుత్వకార్యాలయాలచుట్టూతిరుగుతూఇబ్బందిపడుతున్నారన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా పట్టణ ప్రజలు పండుగ చేసుకోకుండా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీనాయ కులకేదక్కుతుందన్నారు. కేవలం రెండు రోజులే గడువు ఇచ్చి దరఖాస్తులు అడగడం వెనుక ఉన్న కుతంత్రాన్నిపట్టణప్రజలుగమనించాలనిఆయనకోరారు..ప్రభుత్వకార్యాలయాలలో అందజేయాల్సిన దరఖాస్తులను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలలో తీసుకోవడం వెనుక ఉన్న మతలాబు ఏమిటని ఆయన ప్రశ్నించారు. పట్టణ ప్రజలు ఇచ్చేదరఖాస్తులనుమున్సిపల్ ,రెవెన్యూఅధికారులుతీసుకోకపోవడం,దీనిపై ప్రభుత్వ అధికారులకు కనీస సమాచారం లేకపోవడం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కుట్రను బహిర్గతం చేస్తుందన్నారు. కేవలం కాంగ్రెస్ నాయకుల ఇళ్ల వద్ద పార్టీ ఆఫీసు లలో మాత్రమే దరఖాస్తు పత్రాలను నింపడం అంటే ఇది ముమ్మాటికి పట్టణ ప్రజలకు ఓట్ల కోసం వేస్తున్న గాలమేననిఆయనఆరోపించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో నకిలీ దరఖాస్తులనుపెట్టించిఎన్నికల తర్వాతప్రజలనునట్టేటముంచేందుకు కాంగ్రెస్ సిద్ధమైందన్న విషయాన్ని ఇప్పటికేపట్టణప్రజలుగ్రహించారన్నారు. మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు నేతృత్వంలో గడిచిన పదేళ్ల కాలం లో మిర్యాలగూడ పట్టణంలో సాధించిన అభివృద్ధి మీ కళ్ళముందే ఉందని అమలకు సాధ్యం కానీ అడ్డ గోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికలకోసంమరోమారుసెంటిమెంటుమాటలతోప్రజలనువంచించాలనిచూస్తుందన్నారు. కాంగ్రెస్ నయవం చనలో భాగమే ఉచిత హెల్మెట్ల పంపిణీ ఇందిరమ్మ ఇంటి పట్టా ఇంటి దరఖాస్తు లు అని ఆయన అన్నారు. పట్టణ ప్రజలు ఉచిత హెల్మెట్ల కు ఉత్తుత్తి దరఖాస్తుల ఆశలకు లొంగి పోవద్దని గతంలో భాస్కరరావు నేతృత్వంలో జరిగినపట్టణఅభివృద్ధి ని చూసి పట్టణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ మిర్యాలగూడ పట్టణ ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# రామాలయములో వైభవముగా స్వామి వారి పవళింపు సేవ

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**



పరమ పవిత్రమైన ధనుర్మాసము సందర్భముగా చివరి రోజైన శుక్రవారం స్థానిక శ్రీ వేణుగోపాలసీతారామచంద్ర స్వామి దేవస్థానములో శ్రీగోదా రంగ నాయక స్వామి వారి పవళింపు సేవ అత్యంత వైభవముగా జరిగినది.ధనుర్మాసము చివరిరోజున శ్రీ గోదా అమ్మవారు పురవీధులలో ప్రత్యేకముగా అలంకరించిన వాహనములో ఊరేగారు. శ్రీస్వామివారి అద్దాల మండపమును పూలతో సుందరముగా అలంకరించి పవళింపుసేవను అర్చకులు శాస్త్రోక్తముగా నిర్వహించారు.అనంతరము శ్రీఅన్నమయ్య భజన మండలి భక్త బృందంవారు,ఆలయ స్థానాచార్యుల కుటుంభ సభ్యులు పాడినమంగళహారతులు భక్తులను రంజింపజేశాయి.నీరాజన మంత్రపుష్ప ములు,భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమములో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, స్థానాచార్యులు శ్రీనివాసాచార్యులు, రామకృష్ణమాచార్యులు,ఆలయ అర్చకులు రంగబట్టరాచార్యులు, భాస్కరాచార్యులు, మురళీకృష్ణ మాచార్యులు,కోటా సూర్యప్రకాశరావు, గుండా రమేశ్, పొనుగుబాటిఅశోక్, బాచిమంచి చంద్రశేఖర శర్మ రామిశెట్టి రాము,అరవింద్ రెడ్డి, నందయ్య, తిరుపారెడ్డి, కిరణ్, బిక్షమ్ పశ్య పిచ్చమ్మ, వెన్న పద్మ,భారతమ్మ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**హుజూర్ నగర్ రూరల్, మేజర్ న్యూస్:**




ఆనవాయితీగా వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు.శుక్రవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చిమల్ల నాగేశ్వరరావు విజయ ఆధ్వర్యంలో స్థానిక మూడు ముత్యాలమ్మ గుడి సమీపంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన మహిళలకు ఆయన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో చిట్యాల అమర్నాథరెడ్డి మేళ్లచెరువు ముక్కంటి న్యాయవాది లచ్చి మల్ల హరీష్, మాజీ వార్డ్ మెంబర్ వాసుదేవరావు,కొండ హరీష్ గౌడ్ పొనుగుపాటి శ్రీనివాసరావు, అలవాల నరేష్, జానయ్య,మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి అయ్యప్ప ప్రసాదం అందజేసిన వెంకన్న

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :**

నార్కట్ పల్లి మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం అయ్యప్ప గురుస్వామి బెల్లి వెంకన్న శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మర్యాదపూర్వకంగా కలిసి అయ్యప్ప ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో లనార్కట్ పల్లి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మేజర్ గ్రామపంచాయతీ నార్కట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గౌడ్, రాపర్తి మోహన్, తదితరులు పాల్గొన్నారు

